విలేకరులు కావలెను

తెలంగాణ వాణి

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక






సంపుటి: 16 | సంచిక : 89 | శనివారం 25. 7. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00




# 'క్యూర్'లో ఇందిరమ్మ ఇళ్లు..

## జనావాసాల పరిధిలోనే ఉండాలి

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలి
- పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకోవాలి
- ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలి
- ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు
- జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు.
- ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు
- ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది.
- మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది.



హైదరాబాద్ తెలంగాణ వాణి)

నగరంలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లు జనావాసాల పరిధిలోనే ఉండేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్యూర్ పరిధిలో ఇళ్లపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఓఆర్ఆర్ లోపల నిరుపయోగంగా ఉన్న వివిధ స్థలాలను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో స్థలాలను గుర్తించినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పోలీసు, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించిన స్థలాలను తీసుకుని.. ఆయా శాఖలకు వేరే చోట కేటాయించాలని రేవంత్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను జనావాసాలకు దూరంగా కేటాయిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఇబ్బందులు తలెత్తడంతో పాటు అవి నిరుపయోగంగా మారే అవకాశముందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజల పని ప్రదేశాలకు దగ్గరగా.. జనావాసాల పరిధిలో ఇళ్లు నిర్మిస్తే నిరుపేదలు జీవనోపాధి కోల్పోకుండా ఉంటారన్నారు.

క్యూర్ ఏరియాలోని పలు నియోజకవర్గాల్లో ఒక్కో ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో ఇళ్లు నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు రూ.11 లక్షలు ఖర్చవుతుండగా, దీనిలో ప్రభుత్వం రూ. 5 లక్షల మేర సబ్సిడీని అందించనుంది. మిగిలిన రూ.6 లక్షలు లబ్ధిదారుడి వాటాగా చెల్లించాల్సి ఉంటుంది. భూమికయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరించనుంది. తొలి దశలో 17 నియోజకవర్గాల్లో 7,680 ఫ్లాట్లు నిర్మించి ఇచ్చేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజిగిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల పరిధిలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పేపర్ లీక్ చేస్తే పదేళ్ల జైలు, రూ.10కోట్ల జరిమానా?

- ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం
- ముఖ్యంగా ప్రశ్నపత్రాల లీక్‌ల ఘటనలో దోషులకు పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 కోట్ల వరకు జరిమానా
- 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టానికి కేంద్రం కీలక సవరణలు
- వ్యవస్థీకృత నేరాల్లో అయితే 5-10 ఏళ్ల జైలు శిక్ష, రూ.కోటి వరకు జరిమానా ఉంది.
- ఇక, పేపర్ లీకులపై విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు
- ఇప్పటికే ఢిల్లీ న్యాయస్థానంలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ఏర్పాటవ్వగా.. మరో నాలుగింటిని త్వరలోనే ఏర్పాటు



# నీట్ పేపర్ లీక్ పై ప్రధాని మోడీ సంచలన వీడియో

భారత ప్రధాని నరేంద్ర మోడీ నీట్ పేపర్ లీక్ అంశంపై గురువారం అర్ధరాత్రి వేళ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ ప్రత్యక్ష వీడియో సందేశానికి నెటిజన్లు, విద్యార్థుల నుండి అపూర్వ స్పందన లభించింది. సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో పోస్ట్ చేసిన కొద్ది వ్యవధిలోనే మిలియన్ల కొద్దీ వ్యూస్, లక్షలాది లైక్స్‌తో విశేష ఆదరణ పొందింది. "పేపర్ లీకేజీలు సాధారణ విషయాలు కావు.. లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పడే వేదన నాకు బాగా తెలుసు" అంటూ ప్రధాని మోడీ విద్యార్థుల పట్ల చూపిన పారదర్శకత, బాధ్యతాయుత స్పందన దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. అర్ధరాత్రి పెట్టిన ఈ పోస్టుకు 24 గంటలు గడవకముందే 198మిలియన్ వ్యూస్ వచ్చాయి. అలాగే 12.1 మిలియన్ లైక్స్, 4.9 మిలిన్ షేర్స్, 1 మిలియన్ కామెంట్స్ వచ్చాయి. దీంతో ప్రధాని వీడియోకు ఎంతటి ఆదరణ ఉందో ఈ వీడియో స్పష్టం చేసింది.



## సాంకేతికతలో పోలీసులే ముందుండాలి

- సైబర్ మోసాలపై డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరిక
- పెరుగుతున్న సైబర్ నేరాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే..
- తెలంగాణ పోలీసులు సాంకేతికతలో ఎప్పటికప్పుడు ముందుండాలి
- ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన సెంటర్ను సమీక్షిస్తోంది
- ఈ-జీరో ఎఫ్ఐఆర్ అమలు మరింత వేగవంతం చేయాలి..

# యువత డ్రగ్స్‌కి బానిస కావద్దు : సిఐ నవీన్ యాదవ్

- డ్రగ్స్ వల్ల జీవితాలు నాశనం అవుతాయి : ఎడిటర్ జెరిపోతుల సంపత్
- యువత భవిష్యత్ కి పునాదులు వెయ్యాలి : ఎస్ఐ మధు
- మత్తు వల్ల కుటుంబాలు నాశనం అవుతాయి : సైకాలజిస్ట్ బైరి నరేష్
- కమలాపూర్‌లో తెలంగాణ వాణి దినపత్రిక ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**కమలాపూర్, జూలై 24 (తెలంగాణ వాణి)**

సమాజాన్ని నిశ్శబ్దంగా కబళిస్తున్న ముప్పు ఏదైనా ఉందంటే అది డ్రగ్స్ వ్యసనమే. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకుని విస్తరిస్తున్న మాదకద్రవ్యాల సంస్కృతి వారి చదువు, ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్తును తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఈ నేపథ్యంలో యువతలో చైతన్యం కల్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ వాణి దినపత్రిక ఆధ్వర్యంలో కమలాపూర్‌లో నిర్వహించిన డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు సమాజానికి విలువైన సందేశాన్ని అందించింది.

సదస్సులో పాల్గొన్న కమలాపూర్ సీఐ నవీన్ యాదవ్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు బానిసైతే జీవితమే అంధకారమవుతుందని, యువత చెడు స్నేహాలకు దూరంగా






ఉండి తమ లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ విక్రయం, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

ఎస్ఐ మధు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు ఆరోగ్యంతో పాటు ఆర్థిక పరిస్థితిని కూడా దెబ్బతీస్తాయని, విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగి తమ భవిష్యత్తుకు బలమైన పునాదులు వేసుకోవాలని అన్నారు.

ప్రముఖ సైకాలజిస్ట్ బైరి నరేష్ మాట్లాడుతూ, మత్తు పదార్థాలు వ్యక్తి ఆలోచనా విధానాన్ని, కుటుంబ సంబంధాలను, సామాజిక జీవనాన్ని నాశనం చేస్తాయని చెప్పారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, విజ్ఞానాన్ని ఆయుధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ వాణి ఎడిటర్ జెరిపోతుల సంపత్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు ఎంత దూరంగా ఉంటే సమాజం అంత ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వాములు కావాలన్న ఆయన డ్రగ్స్‌పై పోరాటం అనేది సమాజం బాధ్యత అని డ్రగ్స్ సమస్యను కేవలం పోలీసు శాఖ లేదా ప్రభుత్వంతోనే అరికట్టడం సాధ్యం కాదని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, యువత కలిసి పనిచేస్తేనే



మాదకద్రవ్యాల రహిత సమాజం నిర్మించవచ్చని, యువత కలలను కాపాడాలంటే డ్రగ్స్‌కు "నో" చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

సీఓ శేషాద్రి మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలు బాగుపడాలంటే డ్రగ్స్ కి దూరంగా ఉండాలన్నారు. కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో ఎలాంటి డ్రగ్స్ రాకుండా చూస్తామని అలాగే ఎవ్వరు కూడా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో కమలాపూర్ ఎంపీడిఓ గుండె బాబు, కమలాపూర్ డిప్యూటీ ఎంఆర్ఓ సత్యనారాయణ, ఆర్ఐ సమ్మయ్య, కమలాపూర్ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు కౌడగాని రాజేష్, టీయుడబ్ల్యూజే యు ( హెచ్- 143 ) అధ్యక్షులు సతీష్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బాలసాని దేవేందర్, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ సమన్వయకర్త గాండ్ల సుజాత, తెలంగాణ వాణి దినపత్రిక రిపోర్టర్ మోటె చిరంజీవి,మామునూరి సంపత్,అయిలయ్య,సాంబమూర్తి, కుమారస్వామీ, రామకృష్ణ,నగేష్, వంశీక్రిష్ణ, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## కొండచరియలు విరిగిపడి 13 మంది మృతి

- హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం
- కుల్లు నుంచి పంగీ వైపు వెళ్తోన్న టాటా సుమోపై ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయి.
- దీంతో వాహనం వెనుక భాగంలో మంటలు తలెత్తాయి.
- ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు.
- ఘటనాస్థలానికి చేరుకున్న రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు
- ప్రమాదం సమయంలో వాహనంలో 15 మంది వరకు ఉన్నట్లు సమాచారం

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై ఒక రోజు సమయం అడిగారు

- కేంద్రం, కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధుల మధ్య చర్చలు ముగిశాయి.
- ఇందులో భాగంగా కేంద్రం ముందు సీజేపీ మూడు ప్రధాన డిమాండ్లను ఉంచింది.
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం,
- విద్యార్థులపై కేసులు ఎత్తివేయడం వంటి డిమాండ్లు చేసినట్లు సీజేపీ ప్రతినిధులు
- దాదాపు 2గంటలపాటు జరిగిన ఈ సమావేశానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ హాజరు
- సీజేపీ తరఫున పార్టీ జాతీయ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకా వెళ్లారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు సూచన**

**అశ్వారావుపేట, జూలై 24 (తెలంగాణ వాణి):**





అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనుల నేపథ్యంలో పలువార్డుల్లో పర్యటించి స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను సంబంధిత మున్సిపల్, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆయన, సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర మౌలిక వసతుల పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని జూపల్లి రమేష్ బాబు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్ రెడ్డి, మున్సిపల్ ఏఈ ప్రకాష్, కాంట్రాక్టర్ అప్పారావు, పసుపులేటి రామస్వామి, 18వ వార్డు కౌన్సిలర్ తిరుమలశెట్టి వెంకన్నబాబు, 15వ వార్డు ఇన్‌చార్జి మొర్ల వెంకన్న, మున్సిపల్ సిబ్బంది మట్లకుంట కామేశ్వరరావు, కట్టా శ్రీనివాసరావు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్‌పై బీఆర్ఎస్ నిరసన

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని తాటి వెంకటేశ్వర్లు డిమాండ్**



**అశ్వారావుపేట, జూలై 24 (తెలంగాణ వాణి):**
నీట్ పేపర్ లీక్ ఘటనలు, ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యలను నిరసిస్తూ అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్‌లతో విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గేల పూజ, బీఆర్ఎస్ నాయకులు వేముల హరీష్, మామిళ్లపల్లి లక్ష్మణరావు, సన్నేపల్లి సుధాకర్, అయిలూరి కృష్ణారెడ్డి, కారం శివతేజ, తేజావత్ శివభూపతి, నరసింహారావు, చెరుకూరి ప్రసాద్, అచ్చన రామకృష్ణ, వద్ది వెంకటేష్, జూపల్లి కిరణ్, నున్నా గోపాలరావు, తేజావత్ వస్రం, వీరబోయిన సీతారాం, చెన్నుబోయిన సత్యం, అన్నపరెడ్డి సుబ్బారావు, ఇనప్పనూరి రాంబాబు, చల్లా రమేష్, సంతోష్, మహంకాళి తిరుపతయ్య, బేతి శివ, షేక్ సుభాని, మహమ్మద్ అలీ, అగ్గి కార్తీక్, ఇస్లావత్ లక్ష్మీ, తొల్లెం మల్లేష్, తిరుపతిరావు, ఇటుకల హరి, సత్యం, బుడెం తాటి సూర్యం, శనగరపు వెంకటేశ్వర్లు, వాడే రాంబాబు, గాలం బాలాజీ, కలంగి లక్ష్మణరావు, సవలం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలి

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల:జూలై 24 (తెలంగాణ వాణ**

ి)సర్ కార్యక్రమాన్ని సక్సెస్ చేసేందుకు కాంగ్రెస్ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియ ర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఎస్సైఆర్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ శ్రేణులు ఆషామాషీ గా తీసుకోవద్దని నిర్లక్ష్యంగా ఉండవద్దని పకడ్బందీగా పని చేసి నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా చూడాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచించారు. కోరుట్ల మున్సిపల్ అనుబంధ గ్రామమైన ఎకీన్ పూర్ 23వార్డు ఏసికొని గుట్ట, ఇదే మండలం ఐలాపూర్ గ్రామం ల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాలు స్థానిక కాంగ్రెస్ నాయకుల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఐలాపూర్ లో వంద శాతం ఫలితాలు సాధించిన ముగ్గురు బిఎల్ఓ లను జువాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి,ఐలాపూర్ గ్రామ సర్పంచ్ రామకృష్ణ, ఎకీన్ పూర్ గ్రామంలో వార్డ్ సభ్యురాలు మేడిపల్లి శిరీష, శేఖర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కొంతం రాజం,అందె మారుతి,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బండ్ల సరోజన, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, కాంగ్రెస్ మహిళా,కాంగ్రెస్ పార్టీ యువజన, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

హుజూరాబాద్ పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులకు గంజిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలోని 54 మంది మహిళా పారిశుద్ధ్య కార్మికులకు ట్రస్ట్ నిర్వాహకులు, విశ్రాంత ఉపాధ్యాయులు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ చీరలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, స్థానిక కౌన్సిలర్ల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మాట్లాడుతూ.. డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ తన తల్లి జ్ఞాపకార్థం ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, పదవీ విరమణ అనంతరం అందుతున్న పెన్షన్‌ను సమాజ సేవకు వినియోగించడం ఆదర్శనీయమని కొనియాడారు. సమాజంలో ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు అరుదుగా ఉంటారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, స్కావెంజర్లకు దుస్తులు పంపిణీ చేయడంతో పాటు పాఠశాల విద్యార్థులకు కూడా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు సునీత, సింధుజ, సమ్మయ్య, సుమలత, శ్రీలేఖ, భారతి, జమదగ్ని, అబ్దుల్ హలీమ్, నాయకులు రొంటాల బుచ్చయ్య, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "స్పెషల్ పార్టీ సిబ్బందితో జిల్లా ఎస్పీ దర్బార్

- **విశేష సేవలకు ప్రశంసలు,రివార్డులు, సంక్షేమానికి ప్రాధాన్యత**
- **కర్రెగుట్టల రహదారి పనుల్లో సేవలందించిన స్పెషల్ పార్టీ సిబ్బందికి ఎస్పీ ప్రశంసలు.**






**ములుగు,జులై24(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి కేకన్ సుధీర్ రామనాథ్ స్పెషల్ పార్టీ సిబ్బందితో దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న సమస్యలు, సంక్షేమ అంశాలు, భవిష్యత్ అభివృద్ధికి సంబంధించిన సూచనలు, అభ్యర్థనలను స్వయంగా తెలుసుకుని వారితో చర్చించారు. దర్బార్‌లో సిబ్బంది పోలీసు హెడ్ క్వార్టర్స్ లో తాగునీటి కోసం వాటర్ ప్లాంట్ ఏర్పాటు, సిబ్బంది విశ్రాంతి కోసం పోలీస్ వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే ఏర్పాటు చేసే దిశగా సంబంధిత అధికారులకు ఎస్పి ఆదేశాలు జారీ చేసారు . మేడారం సమయంలోను అధికారుల చొరవతో ప్రయాణ బత్యం లభించగా, మరి కొన్ని నెలల ప్రయాణ బత్యం రావాల్సి ఉందని సిబ్బంది ఎస్పి అభ్యర్థించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎస్పి హామీ ఇచ్చారు. అలాగే,కఠిన సేవా పథకాల వంటివి పొందేందుకు అర్హులైన సిబ్బంది వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఇటీవల ఎండలను సైతం లెక్కచేయకుండా కర్రెగుట్టల కొండ ప్రాంతంలో రహదారి నిర్మాణ పనులను విజయవంతంగా పూర్తి చేయడంలో విశేష కృషి చేసిన స్పెషల్ పార్టీ సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. వారి అంకితభావం, క్రమశిక్షణ, సేవలను గుర్తిస్తూ ఉన్నత అధికారుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు రివార్డులు అందజేయనున్నట్లు ప్రకటించారు. అలాగే మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో దీర్ఘకాలంగా అంకితభావంతో సేవలందించిన అర్హులైన స్పెషల్ పార్టీ, బాంబు స్క్వాడ్ సిబ్బందికి ఆక్సిలరీ ప్రమోషన్లు కల్పించే అంశాన్ని కూడా నిబంధనల ప్రకారం పరిశీలించి ఉన్నతాధికారులకు సిఫారసు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ స్పెషల్ పార్టీ సిబ్బంది ములుగు జిల్లా పోలీసు శాఖకు వెన్నెముకలాంటివారని, వారి సంక్షేమం, సేవలకు తగిన గుర్తింపు కల్పించడం జిల్లా పోలీసు శాఖ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సేవాస్ఫూర్తితో ప్రజల భద్రత కోసం కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. స్పెషల్ పార్టీ అని కాకుండా నిజాయితీతో పనిచేసిన ప్రతి సిబ్బందికి తగిన గుర్తింపు ఉంటుందని తెలియచేసారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలి

**ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందించాలి: సీఎస్ సంజయ్ జాజు**





**ములుగు, జూలై 24 (తెలంగాణ వాణి):**
రాష్ట్రంలో నెలకొన్న ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను విజయవంతం చేయాలని, రైతులకు కంది, పెసర, మినుములు, చిరుధాన్యాలు, కూరగాయలు తదితర పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో వరికి బదులుగా ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి రెండు జతల యూనిఫాంలు అందించాలని, యూనిఫాంల తయారీ, పంపిణీలో నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని అధికారులను ఆదేశించారు. వస్త్రాల కటింగ్ నుంచి కుట్టు, పంపిణీ వరకు ప్రతి దశను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, సెర్ప్ సీఈవో దివ్య పాల్గొన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# ఉద్యమంలా ప్రత్యామ్నాయ పంటల సాగును చేపట్టాలి

- **ఆగస్టు 25లోపు విద్యార్థులకు రెండు జతల యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలి.**
- **ఎల్ నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి.**
- **సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి.**
- **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**కరీంనగర్:జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఎల్ నినో ప్రభావంతో ఏర్ప డుతున్న వర్షాభావ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకు ని ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదే శించారు. అదే సమయంలో ప్రభుత్వ యాజమాన్యం లోని పాఠశాలలు,గురుకు లాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఆగస్టు 25లోపు రెండు జతల ఏకరూప దుస్తులు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకో వాలని సూచించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,విద్య, గ్రామీణాభి వృద్ధి,వ్యవసాయ,వైద్య ఆరోగ్య శాఖల అధికారుల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ,ఎల్ నినో ప్రభావం,పంటల సాగు,సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సీపీఓ రామ్ దత్తా రెడ్డి, డీఆర్‌డీఓ గీత, జిల్లా వ్యవ సాయ అధికారి భాగ్యలక్ష్మి, మెప్మా పీడీ స్వరూపారాణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు వీయో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ సంజయ్ జాజు మాట్లాడు తూ,ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడి యట్ వరకు చదువుతున్న ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు నిర్ణీత గడు వులోగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల కొలతలు సేకరిం చడం,మాస్టర్ టైలర్లను అందుబాటులో ఉంచడం, స్వయం సహాయక సంఘా ల మహిళల ద్వారా యూని ఫాంల కుట్టింపును వేగవం తం చేయాలని సూచిం చారు. ఎల్ నినో ప్రభావంతో వరి సాగుకు బదులుగా కందు లు,పెసర్లు,ఇతర ఆరుతడి పంటలు,కూర గాయల సాగుపై రైతులకు విస్తృత స్థాయిలో అవగా హన కల్పించాలని, ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయిలో రైతులతో సమావేశాలు నిర్వహించి పంటల మార్పిడిపై అవగాహన పెంచాలని తెలిపారు. అలాగే సీజనల్ వ్యాధులపై వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. యూని ఫాంల పంపిణీని నిర్ణీత గడువులో పూర్తి చేయడం తో పాటు,ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కార్యక్రమా లునిర్వహించాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులు,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల మృత్యుఘోష



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ముప్పై ఐదు నుండి నలభై ఏళ్ల వరకు సేవలు అందించి, పదవీవిరమణ చేసిన వేలాది మంది కార్మికులు గత మూడేళ్లుగా సంస్థ నుండి తమకు హక్కుగా చెందవలసిన డబ్బులు అందక దినదిన గండంగా జీవితాలను కొనసాగిస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే వాళ్ళు అనుక్షణం మృత్యుఘోషను అనుభవిస్తున్నారు.

గత మూడు నాలుగేళ్ల కాలంలో దాదాపు ఇరవై వేలకు పైగా మంది కార్మికులు సంస్థ నుండి రిటైర్ అయ్యినట్టుగా సమాచారం.

వీరందరికీ గ్రాట్యుటీ,ప్రావిడెంట్ ఫండ్,లీవ్ ఎన్క్యాష్మెంట్ కు సంబంధించిన డబ్బులు ఒక్కొక్కరికి పది లక్షల నుండి పధ్నాలుగు లక్షల వరకు పదవీవిరమణ చేసిన సందర్భంగా సంబంధిత కార్మికులకు సంస్థ చెల్లివలసి ఉంది.

వీటితో పాటు ఇలా పదవీవిరమణ చేసిన వేలాది మంది కార్మికులకు 2017,2021 రెండు వేతన సవరణల సందర్భంగా సంస్థ చెల్లించవలసిన బకాయిలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి.

అలాగే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థలో పనిచేసి,పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు తాము జమ చేసుకున్న ప్రావిడెంట్ ఫండ్ కు యాజమాన్యం షేర్ ను జత చేసిన డబ్బును పెన్షన్ రూపంగా చెల్లిస్తుంది.

తెలంగాణ ఆర్టీసీ సంస్థలో రిటైర్ అయ్యిన వేలాది మంది కార్మికులకు అత్యల్పంగా ఎనిమిది వందల రూపాయలు,అత్యధికంగా నాలుగువేల రూపాయల ను సంస్థ పెన్షన్ రూపంలో ప్రతి నెల అందిస్తుంది.

దశాబ్దాల తరబడి సంస్థకు రాత్రనక,పగలనక సేవలందించిన కార్మికులకు ఇంత తక్కువ పెన్షను అందించడం అత్యంత అమానవీయం సందర్భం.

గత మూడేళ్లుగా తమకు హక్కుగా రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ ను చెల్లించడంలో ఆర్టీసీ సంస్థతో పాటు,రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవరిస్తుందన్న విమర్శలు ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల నుండి సర్వత్రా వినిపిస్తున్నాయి. అసలే అత్యల్ప పెన్షన్,అందులో తమకు చెల్లించవలసిన పెన్షన్ బెనిఫిట్స్ ను ఏళ్ల తరబడి పెండింగ్ లో పెట్టడం వల్ల తమ కుటుంబాలు వీధిన పడుతున్నాయని,ఒక వైపు కుటుంబ పోషణ,మరోవైపు పిల్లల పెళ్లిళ్లు చేయక,ఉన్నత చదువులు చదివించలేక మాసికంగా కుంగిపోతున్నామని వాళ్లు రోధిస్తున్నారు. వీళ్ళంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనడమే కాదు, సకల జనుల సమ్మెలో బస్సులను ఆపి "బస్సు కా పయ్యా నహీ చలేగా" అంటూ ఆనాటి ఉద్యమంలో ముందుండి నడిచి ఉద్యమ ఉధృతికి కృషి చేశారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులతో పాటు, తమ పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని భావించి వీళ్ళు ఉద్యమానికి దన్నుగా నిలిచారు.

ప్రభుత్వం ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు చెల్లించవలసిన డబ్బులను పెండింగ్ లో పెట్టడం వల్ల ఇప్పటికే దాదాపు రెండు వందల మందికి పైగా కార్మికులు మానసిక వేదనకు గురై, అనారోగ్యంతో మంచం పట్టి, వైద్య చికిత్స చేసుకునే ఆర్థిక స్తోమత లేక మరణించారని,అయినా ప్రభుత్వం స్పందించక పోవడం అన్యాయమని ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మార్త రవీందర్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. తాను కూడా రిటైర్ అయ్యి మూడేళ్లు గడిచినప్పటికీ తనకు రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ ఇప్పటివరకు పొందలేదని,తనలాగే వేలాది మంది రిటైర్డ్ కార్మికులు ఆవేదనతో కుంగిపోతున్నారని రవీందర్ తన ఆందోళనలను వ్యక్తం చేశారు.

గత మూడేళ్లకు పైగా రిటైర్ అయిన కార్మికులకు ఆర్టీసీ సంస్థ నుండి హక్కుగా రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ ను చెల్లించే విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని తెలంగాణ రవాణ శాఖ మంత్రి,సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్ళినప్పటికి ఎలాంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందని ఆర్టీసీ రిటైర్డ్ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని రాజయ్య తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ ఉద్యోగులకు విడతలవారీగా పెన్షన్ బెనిఫిట్స్ ను చెల్లిస్తున్నట్టు తమకు కూడా విడతలవారీగా చెల్లించాలని మొరపెట్టుకున్నప్పటికీ తమ ఆవేదనను పట్టించుకోవడం లేదని,ఈ విషయాన్ని అన్ని ప్రతిపక్ష పార్టీల దృష్టి కి తీసుకువెళ్లామని కూడా రాజయ్య వివరించారు.

తెలంగాణ ఆర్టీసీలో రిటైర్ అయిన కార్మికుల ఆవేదనను మానవీయ కోణంలో పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని పౌర సమాజం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

అలాగే,ఆర్టీసీ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వోద్యోగులగా గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని సౌకర్యాలను ఆర్టీసీ కార్మికులకు వర్తింపచేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఆర్టీసీ రిటైర్డ్ కార్మికులకు కూడా ప్రభుత్వ పెన్షనర్లు గా గుర్తించి వారికి ప్రభుత్వ పెన్సర్లతో సమానంగా పెన్షన్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు...

**ఆవునూరి సమ్మయ్య**
**ఇండిపెండిట్ జర్నలిస్ట్.**

## విద్యాసంస్థలు బంద్ చేసిన ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు

### ఢిల్లీ ఘటనపై నిరసన కేంద్ర విద్యాశాఖ మంత్రికి రాజీనామా డిమాండ్




**ధర్మారం, జూలై 24 (తెలంగాణ వాణి)**

రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ధర్మారం మండలంలో ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసు దాడులను నిరసిస్తూ, విద్యా వ్యవస్థకు సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం ఈ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఘటనపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే నీట్ పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న వరుస వైఫల్యాలు, ప్రశ్నపత్రాల లీకేజీలు, అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కొత్తపల్లి శశివర్ధన్, మామిడి రామ్‌చరణ్, పురాణం శ్రీనివాస్, బొంత సంతోష్, బొలి కార్తీక్, కాకాపురం కార్తీక్, ఎన్ఎస్‌యూఐ నాయకులు మనోజ్, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**ధర్మారం, జూలై 24 (తెలంగాణ వాణి):**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదిన వేడుకలను శుక్రవారం ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నందిమేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, మాజీ ఎంపీటీసీ తుమ్మల రాంబాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో తెలంగాణకు భారీ పెట్టుబడులు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కేటీఆర్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కే. బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పి. రామారావు, మేడారం ప్యాక్స్ మాజీ వైస్ చైర్మన్ సామంతుల రాజమల్లు, ఖిలవనపర్తి, మల్లాపూర్ సర్పంచులు మోతే కనుకయ్య, మంద శ్రీనివాస్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, మాజీ సర్పంచులు జనగామ అంజయ్య, అడువాల అరుణజ్యోతి-రవి, మాజీ ఎంపీటీసీలు దాడి సదయ్య, బొడ్డు రాములు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, నాడెం శ్రీనివాస్, కూరపాటి శ్రీనివాస్, సల్వాజీ మాధవరావు, బండవరం సుమన్, కాంపెల్లి అపర్ణ, మార్క సంధ్య, మమత, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు దేవి నలినీకాంత్, దేవి వంశీకృష్ణ, అర్ధవేలి రాము, గంధం తిరుపతి, రాగుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి--యువజన బంద్ విజయవంతం

- నీట్ పేపర్ లీకేజీపై నిరసన
- కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా డిమాండ్




**హుస్నాబాద్, జూలై 24 (తెలంగాణ వాణి ఆర్సీ)**

: నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్), బీఎస్పీ ఆధ్వర్యంలో శుక్రవారం హుస్నాబాద్‌లో నిర్వహించిన విద్యార్థి--యువజన బంద్ విజయవంతమైందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్‌కుమార్, బీఎస్పీ నాయకుడు వేల్పుల రాజు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు నష్టపోయారని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని కోరారు.జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వరుస ప్రశ్నపత్రాల లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. పేపర్ లీకేజీలకు నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జి, భాష్పవాయు గోళాలు, వాటర్ కెనాన్లతో దాడులు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.ఘటనపై నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ బంద్ కార్యక్రమంలో యువజన నాయకులు విష్ణువర్ధన్, రాజేష్, సాయికిరణ్, వరుణ్, సందేశ్, గణేష్, రవితేజ, అంజి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ బాధితులకు న్యాయం చేయాలని గద్దర్ సర్కిల్‌లో నిరసన

**తెల్లాపూర్, జూలై 24 (తెలంగాణ వాణి):**



సమైక్య యూత్, జై తెలంగాణ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నీట్ పరీక్ష బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గద్దర్ సర్కిల్‌లో శుక్రవారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పరీక్షలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించి బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, రమేష్, జావీద్ సాయి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు. నీట్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు

# రిజర్వేషన్ డేను విజయవంతం చేద్దాం

### తెలంగాణ అంబేద్కర్ సంఘం పిలుపు

**చిగురుమామిడి, జూలై 24 (తెలంగాణ వాణి):**

జూలై 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సేన ఆధ్వర్యంలో నిర్వహించనున్న "రిజర్వేషన్ డే" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడిన ఆయన, ఛత్రపతి సాహూజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక ముఖ్య అతిథిగా హాజరవుతారని, సీనియర్ న్యాయవాది చెక్కుడు ప్రభాకర్, తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పెనుముల జగన్, హైకోర్టు న్యాయవాది డా. కదిరి కృష్ణ, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు చలకాని వెంకట్ యాదవ్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకుడు డా.



బెల్లయ్య నాయక్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. రిజర్వేషన్ల చరిత్ర, బీసీ కులాల అభ్యున్నతి, మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహూజీ మహారాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, ఈడబ్ల్యూఎస్, దళిత క్రైస్తవుల సమస్యలు, రాజ్యాంగబద్ధ రిజర్వేషన్ల పరిరక్షణ వంటి అంశాలపై ఈ సభలో విస్తృతంగా చర్చ జరుగుతుందని చెప్పారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు, దళితులు, బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులు, మహిళలు, మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం తరఫున డిమాండ్ చేశారు. 1902లో దేశంలోనే తొలిసారిగా వెనుకబడిన వర్గాలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఛత్రపతి సాహూజీ మహారాజ్ సామాజిక న్యాయానికి మార్గదర్శిగా నిలిచారని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో రిజర్వేషన్లకు బలమైన పునాది వేశారని పేర్కొన్నారు. విద్యార్థులు, మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, కవులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రిజర్వేషన్ డే సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ తాడూరి కృష్ణ, బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ సంఘం నాయకులు పొన్నాల వినోద్ కుమార్, ఎనగందుల సంపత్, వంతడుపుల తిరుపతి, వంతడుపుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యశ్వంతరావు పేటలో భూభారతి భూ సర్వే (రీసర్వే) అవగాహన సదస్సు

**జగిత్యాల /బుగ్గారం :24 జులై (తెలంగాణ వాణి విలేకరి )**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ శాఖ నిర్వహిస్తున్న భూభారతి భూ రీసర్వే పై అవగాహన గ్రామసభ బుగ్గారం మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో ఆధ్వర్యంలో యశ్వంతరావు పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూభారతి ప్రక్రియ భూ రికార్డుల నిర్వహణ సర్వే విధానం రైతులు కూడ పాటించాల్సినటువంటి విధానం అంశాలపై అధికారులు వివరిస్తూ, రైతులకు ఎలాంటి భూమి సర్వే లు హెచ్చుతగ్గులు ఉండి ఒకరి సర్వే నంబర్ పై మరొకరి సర్వేలు మారిన వారికి మోకా కస్తూ స్థలాన్ని పరిశీలించి రైతులకు సరైన



క్రమంలో భూమి సర్వే సరి చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, వైద్య అధికారులు ఎంపీడీవో అధికారులు గ్రామ కార్యదర్శి,అధికారి,గ్రామ సర్పంచ్ వురిమెట్ల లక్ష్మి -బుచ్చయ్య, ఉపసర్పంచ్ కోల శ్రీనివాస్, వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రజలు రైతులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఉన్నత విద్యాసంస్థల బంద్ విజయవంతం

- నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

**సూర్యాపేట, జూలై 24 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో):**

వామపక్ష విద్యార్థి సంఘాలైన పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇంటర్ నుంచి పీజీ వరకు ఉన్న విద్యాసంస్థల బంద్ శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2017, 2021, 2024 సంవత్సరాల్లో నీట్ ప్రశ్నాపత్రం లీక్ కావడం దేశ చరిత్రలో దురదృష్టకరమని పేర్కొన్నారు.నీట్ పరీక్షకు హాజరైన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పార్లమెంట్ ముట్టడికి శాంతియుతంగా వెళ్లిన విద్యార్థులపై పోలీసుల ద్వారా




దాడులు చేయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బోర లెనిన్, కేశపోయిన వంశీ, ప్రవీణ్, అరుణ్, మనీ, రహీం, పులుసు దిలీప్, సాయితేజ, వెంకటరెడ్డి, నాని తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**చౌటుప్పల్, జూలై 24 (తెలంగాణ వాణి):**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ శ్రీ ఆందోల్ మైసమ్మ ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి, కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేష్, నల్పరాజు రమేష్, నీళ్ల లింగస్వామి గౌడ్, రమణ, రాజేష్, శేఖర్ గౌడ్, యాదగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా నర్సంపేటలో కాంగ్రెస్ ధర్నా

**ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం**

**నర్సంపేట, జూలై 24 (తెలంగాణ వాణి):**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వరంగల్ కూడలిలో ధర్నా నిర్వహించి ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీ ఘటనలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని అణిచివేసే చర్యలను ఖండించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల సాంబరెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలకు చేరువ చేయాలి

గోదావరిఖని : ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ప్రత్యేక వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి, వాటిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆసుపత్రిలో అందిస్తున్న ప్రత్యేక వైద్య సేవలు, చికిత్సా సౌకర్యాలు, వైద్యుల అందుబాటు, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సౌకర్యాలతో అనేక ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటిపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్ల ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి అనవసరంగా అధిక వ్యయం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తున్న సేవలపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్



**ఇబ్రహీంపట్నం, జూలై 24 (తెలంగాణ వాణి):**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌ను అదనపు కలెక్టర్ బి. రాజా గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ప్లాంట్‌లో నీటి సరఫరా విధానం, నీటి నాణ్యత, నిర్వహణపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ ఎం. జానకి, ఎంపీడీఓ చిప్ప గణేష్, తహసీల్దార్ వరప్రసాద్, ఎంపీఓ రామకృష్ణరాజు, డీఈఈ బి. మల్లేష్, ఏఈలు వింధ్య రాణి, జ్ఞానేశ్వర్, లత, ప్రాజెక్ట్ మేనేజర్ నాగరాజు, సర్పంచ్ పుప్పాల లక్ష్మి, ఉపసర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## యశ్వంతరావుపేటలో భూభారతి రీ సర్వేపై అవగాహన సదస్సు



**బుగ్గారం, జూలై 24 (తెలంగాణ వాణి)**

: జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేట గ్రామంలో శుక్రవారం భూభారతి భూ రీ సర్వేపై అవగాహన గ్రామసభ నిర్వహించారు. మండల తహసీల్దార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో భూ రికార్డుల నిర్వహణ, రీ సర్వే విధానం, రైతులు పాటించాల్సిన నిబంధనలపై అధికారులు వివరించారు.భూముల సర్వేలో తలెత్తిన హెచ్చుతగ్గులు, సర్వే నంబర్లలో ఉన్న వ్యత్యాసాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం సరిచేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, వైద్య, ఎంపీడీవో శాఖల అధికారులు, గ్రామ సర్పంచ్ వురిమెట్ల లక్ష్మి--బుచ్చయ్య, ఉపసర్పంచ్ కోల శ్రీనివాస్, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డైట్ మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి

### జెడ్పీ సి ఈ ఓ గౌతం రెడ్డి ..



**రాయికల్: జూలై 24(తెలంగాణ వాణి):**

జగిత్యాల జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి (జిల్లా పరిషత్) గౌతం రెడ్డి రాయికల్ మండలంలోని జ్యోతిబా పూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, అల్లిపూర్ -- సింగరావుపేటను శుక్రవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి,విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను తనిఖీ చేశారు. ఆహార ధాన్యాల నిల్వ (స్టాక్)తో పాటు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి,రికార్డులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు.అనంతరం పాఠశాల మరుగుదొడ్లను తనిఖీ చేసి,పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి,వారికి అందిస్తున్న ఆహార నాణ్యతపై ఆరా తీశారు.విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన డైట్ మెనూ ప్రకారమే పోషకాహారాన్ని అందించాలని,పాఠశాల ఆవరణలో పరిశుభ్రత,పారిశుద్ధ్యాన్ని ఎప్పటికప్పుడు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యనిర్వహణాధికారి (డిప్యూటీ సీఈఓ) నరేష్,ఎంపీడీఓ చిరంజీవి,గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సమతుల్య జీవనశైలితోనే సంపూర్ణ ఆరోగ్యం: కేయూ వీసీ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి



**హనుమకొండ, జూలై 24 (తెలంగాణ వాణి):**
ఆహారం, జీవనశైలి, భావోద్వేగాలు, నిద్ర సమతుల్యంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ నేచురోపతి లైబ్రరీ అండ్ రీసెర్చ్ సెంటర్ 8వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సహజ జీవన విధానాన్ని అలవర్చుకోవడం ద్వారా దీర్ఘాయుష్షుతో ఆరోగ్యంగా జీవించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నేచురోపతికి సంబంధించిన 11 పరిశోధన గ్రంథవ్యాస సూచికలను అతిథులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ వీసీ ఆచార్య టి. యాదగిరిరావు, డా. జి.పి. ప్రసాద్, ఆచార్య జి. రామేశ్వరం, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**నర్సంపేట, జూలై 24 (తెలంగాణ వాణి):**
నీట్ పేపర్ లీకేజీ, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలకు నిరసనగా యూఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేటలో పలు పాఠశాలలు, కళాశాలలు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మొగిలిచర్ల సందీప్, కొమ్ముక రవి, సుభాష్ మాట్లాడుతూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని, ఎన్‌టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులపై జరిగిన దాడులకు ప్రధాని నరేంద్ర మోదీ క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు, రమేష్, రవి, వెంకటేష్‌తో పాటు వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**నిర్మల్, జూలై 24 (తెలంగాణ వాణి):**
టీపీసీసీ పిలుపు మేరకు, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కూచాడీ శ్రీహరి రావు ఆదేశాలపై నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులు, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీపై జరిగిన పోలీసు చర్యలను ఖండించారు. బంద్‌కు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు, విద్యార్థులకు కూచాడీ శ్రీహరి రావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎర్రవోతు రాజేందర్, రమేష్ కుమార్, కొట్టే శేఖర్, సంతోష్, అన్వార్, ప్రశాంత్, పుడారి శివ, నాంపల్లి కిరణ్, రవి, జాదవ్ వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధనకు బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభలు



**మంచిర్యాల, జూలై 24 (తెలంగాణ వాణి):**
బీసీల హక్కులు, సామాజిక న్యాయం, విద్యా, ఉద్యోగ రంగాల్లో సముచిత ప్రాతినిధ్యం కోసం ఆగస్టు 7న బెంగళూరులో జరిగే 11వ అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభలను విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మంచిర్యాలలో మహాసభల వాల్ పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. బెంగళూరులో జరిగే మహాసభకు 29 రాష్ట్రాల నుంచి ఓబీసీ ప్రతినిధులు, మేధావులు, సామాజిక కార్యకర్తలు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొండిల్ల శ్రీనివాస్, నేరెళ్ల వెంకటేష్, రాయబారపు కిరణ్, రంగు రాజేశం, శ్రీనివాస్ గౌడ్, బిలాల్, ఆనంద్, శివ, ఎం.డి. సలాం, గరిగే సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంతో ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలి

### అదనపు కలెక్టర్ భుజంగరావు

**నిజామాబాద్, జూలై 24 (తెలంగాణ వాణి):**
ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ వి. భుజంగరావు సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. వరికి ప్రత్యామ్నాయంగా కందులు, పెసర్లు, కూరగాయల వంటి పంటలను సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులను ఆగస్టు 25లోపు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్‌డీవో సాయన్న, జిల్లా వ్యవసాయ





అధికారి వీరస్వామి, డీపీవో శ్రీనివాస్ రావు, డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కళాశాలలలో సివిల్ పనులు పూర్తి చేయండి

**ప్రిన్సిపాల్ ల సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్**
**నిజామాబాద్ జులై 24: (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మంజూరైన నిధులతో త్వరగా సివిల్ పనులను, ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేసి బిల్లులు సబ్మిట్ చేయాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశం ఇంటర్ విద్యా కార్యాలయంలో జరిగింది. జిల్లా ఇంటర్ విద్యా ఆధికారి మాట్లాడుతూ కళాశాలలో ఇతర మరమ్మతులు, ఎలక్ట్రికల్ మరమ్మతులు, అవసరమైన సామాగ్రి కొనుగోలు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులు కూర్చునే ఫర్నిచర్ ను మరమ్మతులు చేయించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ప్రిన్సిపాల్ లకు లెక్చరర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిక్షణ తరగతులకు అధ్యాపకులకు కేటాయించిన



తేదీలలో హాజరయ్యే విధంగా ప్రిన్సిపల్ లు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ఆదేశించారు . అలాగే ఈ విద్యా సంవత్సరంలో మరిన్ని అడ్మిషన్లను పెంచేందుకు గాను కళాశాల ప్రిన్సిపల్ లు, అధ్యాపకులు సమన్వయంతో ప్రతి గ్రామంలో ఇంకా 10వ తరగతి చదివి కళాశాలల లో చేరని విద్యార్థులను గుర్తించి వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని ఆదేశించారు.ఇదివరకే అడ్మిషన్లు ఆయిన విద్యార్థుల యు డైసు, ఆధార్ అప్డేట్లు వెంట వెంటనే చేయించాలని ప్రిన్సిపల్ లను జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరానికి గాను విద్యార్థులకు ఇప్పటినుండి ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేయడంతో పాటు విద్యార్థిని విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించాలని, సామాజిక స్పృహ ను పెంపొందించాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి ప్రిన్సిపల్ లను ఆదేశించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు స్లిప్ టెస్టులతో పాటు నెలవారి పరీక్షలను నిర్వహించి వారి మార్కులను నమోదు చేయాలని, ఫలితాలను విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేయడంతో పాటు విద్యార్థులను గ్రేడుల వారిగా విభజించి ప్రత్యేక శిక్షణను ఇచ్చే విధంగా ఇప్పటినుండి చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అధ్యాపకుల కొరత ఉన్న కళాశాలల్లో వెంటనే అతిథి అధ్యాపకులను నియమించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. అలాగే బోధన బోధనేతర సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సీతారామపల్లిలో మెగా వైద్య శిబిరం

- క్షయ, కీటక జనిత వ్యాధులపై అవగాహన
- 123 మందికి వైద్య పరీక్షలు.. మందుల పంపిణీ

**మంచిర్యాల, జూలై 24 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల పురపాలక పరిధిలోని నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీతారామపల్లి రైతు వేదికలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ శిబిరాన్ని సందర్శించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా మొబైల్ ఎక్స్‌రే ద్వారా పరీక్షలు నిర్వహించి అనుమానితులను గుర్తించారు. 30 ఏళ్లకు పైబడిన వారికి రక్తపోటు, మధుమేహ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. వివరాలను నిశ్చయ్ పోర్టల్‌లో నమోదు చేశారు.వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని డీఎంహెచ్‌వో సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత



పాటించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. 14 ఏళ్లు నిండిన బాలికలకు హెచ్‌పీవీ టీకా వేయించుకోవాలని సూచించారు.ఈ శిబిరంలో మొత్తం 123 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ రషీద్, కార్పొరేటర్ సిరిమల సౌమ్య, వైద్యాధికారులు డాక్టర్ వెంకటేష్, డాక్టర్ ప్రియాంక సలోని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాందేవ్, టీబీ పర్యవేక్షకులు సాయిరెడ్డి, రాజేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూనిఫామ్‌ల తయారీ పూర్తి చేయాలి.. భూగర్భ జలాల సంరక్షణపై దృష్టి పెట్టాలి: సీఎస్ సంజయ్ జు



**నిర్మల్, జూలై 24 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్‌ల తయారీని వెంటనే పూర్తి చేసి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో యూనిఫామ్‌ల తయారీ, వాతావరణ పరిస్థితులు, పంటల సాగుపై సమీక్ష నిర్వహించారు .భూగర్భ జలాల సంరక్షణకు జలసిరి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, రైతుల్లో అవగాహన పెంచాలని సూచించారు. అలాగే ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రతి మండలంలో విత్తన మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులతో సమీక్ష నిర్వహించి, ఫామ్‌పాండ్‌ల నిర్మాణం, భూగర్భ జలాల సంరక్షణ చర్యలు వేగవంతం చేయాలని, యూనిఫామ్‌ల తయారీని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో విజయలక్ష్మి, డీఈవో భోజన్న, డీఎంహెచ్‌వో రాజేందర్, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ధనోర(బి)లో 'పోలీసులు మీకోసం' కార్యక్రమం నిర్వహణ

**ఉట్నూర్, జూలై 24 (తెలంగాణ వాణి):**
ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం ధనోర(బి) గ్రామంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో 'పోలీసులు మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు.గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం, సాగు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అలాగే రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి 20 మంది వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించిన ఎస్పీ, మండలస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు ట్రోఫీలు, మెడల్స్, నగదు బహుమతులు



అందజేశారు. కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, సీఐ ఎం. ప్రసాద్, ఎస్ఐ సాయన్న, సర్పంచ్ జాదవ్ జమున నాయక్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీపై బాధ్యత వహించాలి

, పర్వతగిరి : నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనపై బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విద్యార్థులపై జరిగిన దాడులు, అరెస్టులు, లాఠీచార్జీలను తీవ్రంగా ఖండించారు.

## ప్రభుత్వ బడుల యూనిఫామ్ తయారీ వేగవంతం చేయాలి

### సీఎస్ సంజయ్ జాజు





**ఆదిలాబాద్, జూలై 24 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్‌ల తయారీని వెంటనే పూర్తి చేసి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో యూనిఫామ్‌లు, వాతావరణ పరిస్థితులు, పంటల సాగుపై సమీక్షించారు. భూగర్భ జలాల సంరక్షణకు జలసిరి కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని, రైతుల్లో అవగాహన పెంచాలని సూచించారు. అలాగే ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రతి మండలంలో విత్తన మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులతో సమీక్ష నిర్వహించి, ఫామ్‌పాండ్‌ల నిర్మాణం, భూగర్భ జలాల సంరక్షణ, యూనిఫామ్‌ల తయారీని వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్‌డీఏ పీడీ రవీందర్, మెప్మా పీడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను నమ్మించి మోసం చేసిన అంతర్రాష్ట్ర నేరస్థుల అరెస్ట్



**ఆదిలాబాద్, జూలై 24 (తెలంగాణ వాణి):**
ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన మోసం కేసును 48 గంటల్లో ఛేదించి, ప్రజలను నమ్మించి ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్లు అపహరిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులు హార్డ్‌వేర్ దుకాణాలు, ఆటో డ్రైవర్లు, సాధారణ ప్రజలను నమ్మించి వారి వాహనాలు, మొబైల్ ఫోన్లు అపహరిస్తున్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, 11 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రధాన నిందితుడిపై రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది కేసులు నమోదైనట్లు వెల్లడించారు.
తెలియని వ్యక్తులను నమ్మి వాహనాలు, మొబైల్ ఫోన్లు ఇవ్వవద్దని ప్రజలకు డీఎస్పీ సూచించారు. కేసును 48 గంటల్లో ఛేదించిన వన్‌టౌన్ సీఐ బి. సునీల్ కుమార్, ఎస్ఐలు నాగనాథ్, అశోక్‌తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించినట్లు తెలిపారు.

## జన జాగరణ యాత్రను విజయ వంతం చేయండి




**మందమర్రి జులై 24 (తెలంగాణ వాణి)**
సిపిఎస్ రద్దు కోసం 25 న ఉద్యోగులు చేపట్టే జన జాగరణ యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర ఉఫాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బటారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మంచిర్యాలలో సిపిఎస్ రద్దు కోసం జరగబోయే ఉద్యోగుల జన జాగరణ యాత్ర కు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , రేచిని పాఠశాల ఉపాధ్యాయులు మద్దతు ప్రకటించారు.
ఈ సందర్భంగా భట్టారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టి పి యు ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బగ్గని రవి మాట్లాడుతూ ఈ నెల 25 న జరగబోయే సిపిఎస్ జన జాగరణ యాత్రలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేచిని ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు రశీదుల పంపిణీ



**ఆదిలాబాద్, జూలై 24 (తెలంగాణ వాణి):**
డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులే నివాసంగా వినియోగించుకోవాలని, వాటిని అద్దెకు ఇచ్చినా లేదా విక్రయించినా కేటాయింపులు రద్దు చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా హెచ్చరించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో 6 నుంచి 16 వార్డులకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషతో కలిసి ఇళ్ల కేటాయింపు రశీదులను అందజేశారు. లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేశామని, కేఆర్‌కే కాలనీ, మావల ప్రాంతాల్లో ఇళ్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. త్వరలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అధికారిక ప్రొసీడింగ్స్ అందజేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వాస్తాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్-లోకేశ్వరం, జూలై 24 (తెలంగాణ వాణి):**
గ్రామాల సమగ్రాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. లోకేశ్వరం మండలం వాస్తాపూర్‌లో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వట్టోలి గ్రామంలో రూ.37 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ పనులకు భూమిపూజ చేశారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, సాగునీటి సౌకర్యాల కల్పన, విద్యాసంస్థల్లో సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మెదక్‌లో బీజేపీ రాస్తారోకో..
## రాహుల్ గాంధీ చిత్రపటం దహనం



**మెదక్, జూలై 24 (తెలంగాణ వాణి):**
భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద శుక్రవారం రాస్తారోకో నిర్వహించి, రాహుల్ గాంధీ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ, పార్లమెంట్ ముట్టడి ప్రయత్నాలను ఖండిస్తూ బీజేపీ నిరసన చేపట్టిందన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో బాధ్యులపై ఇప్పటికే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, రంజిత్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు గడ్డం కాశీనాథ్, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మల్లిక, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాలరాజు, పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనాలు, లారీలు రోడ్డుపై పార్కింగ్ చేయకుండా చూడాల్సిన బాధ్యత డాబా యజమానులదే.

### థాబా ఓనర్లు, నిర్వాహకులతో సమావేశం.

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జులై : 24 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
జిల్లా వ్యాప్తంగా జాతీయ రహదారిపై మరియు అంతర్రాష్ట్ర రహదారిపై ఉన్న థాబాల నిర్వాహకులు మరియు ఓనర్లతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానిక గుడిహత్నూర్ మండల కేంద్రంలో అరైవ్ అలైవ్ లో భాగంగా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దాబాలలో మద్యం సేవించడం వల్ల, వాహన ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం పెరుగుతుందని, ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై ఉన్న దాబాలలో రోడ్లపై వాహనాలు లారీలు పార్కింగ్ చేయకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గల దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకూడదని



కఠినంగా తెలియజేశారు. అనగా ముఖ్యంగా ధాబాలలో మద్యం సేవించడం, మద్యం అమ్మకం, గంజాయి, మాదకద్రవ్యాలు లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారిపై కేసులు నమోదు చేస్తూ, ధాబాలను తాత్కాలికంగా సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. . ముఖ్యంగా ప్రతి ఒక్క దాబాలో మంచి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. థాబాకు వచ్చే ప్రతి వాహనం దాబా యొక్క పార్కింగ్ స్థలాలలో మాత్రమే వేచి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై దాబాలకు వచ్చే వాహనాలు పార్కింగ్ చేయరాదని తెలియజేశారు. ధాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు నేరస్తులు పాల్పడే విషయాలను మాట్లాడిన, ఆయుధాలు కనిపించిన, గంజాయి మాదకద్రవ్యాలు వంటి వాటి సమాచారం ఉన్న పోలీసు లకు సమాచారం అందించాలని వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. నిజాయితీతో పనిచేసి సక్రమమార్గంలో సంపాదించుకోవాలని జిల్లా ఎస్పీ దాబా నిర్వాకులకు సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి జిల్లా వ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూరు ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే , ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ కె నరేష్ కుమార్, ఎస్ ఐ ఎల్ శ్రీకాంత్, దాబా ఓనర్లు యజమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వొడితెల రాజేశ్వర్‌రావు వర్ధంతి సందర్భంగా అన్నప్రసాద వితరణ

**వీణవంక, జూలై 24 (తెలంగాణ వాణి):**
మాజీ రాజ్యసభ సభ్యులు వొడితెల రాజేశ్వర్‌రావు వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 76వ వారపు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్, అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ, రాజేశ్వర్‌రావు ప్రజాసేవలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి మోదుగాకుల విస్తార్లలోనే భోజనం వడ్డిస్తున్నామని



చెప్పారు. కార్యక్రమంలో నిమ్మల సమ్మన్న ముదిరాజ్, కర్రె నర్సయ్య, దూలం కనుకయ్య, కొలిపాక ఎల్లయ్య, కాంతాల సంపత్ రెడ్డి, కర్రె వెంకటస్వామి, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో తాగునీటి బోరు మోటార్ల ప్రారంభం

**మెదక్, జూలై 24 (తెలంగాణ వాణి):**
హవేలీ ఘనపూర్ మండలంలోని ఔరంగాబాద్ తాండా, సుల్తాన్‌పూర్, బూరుగుపల్లి గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోరు మోటార్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర ఐ కేర్ ఆప్టికల్స్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్

**నాగిరెడ్డిపేట మండలం జులై 24:( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నాగిరెడ్డి పేట మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న వెంకటేశ్వర ఐ కేర్ ఆర్టికల్స్ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, చేతులమీదుగా ప్రారంభించారు . ఈ సందర్భంగా జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రతి వ్యక్తికి సరైన సమస్యలను గుర్తించి కళ్ళజోళ్లను అందించాలని సూచనలు చేశారు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా మాజీ ఏఎంసి చైర్మన్ ప్రతాపరెడ్డి గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు .



## అప్లియేషన్ లేని కాలేజీలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్సీ ఎస్టీ విద్యార్థి రాష్ట్ర సంఘం

### అధ్యక్షులు కట్టెల శివకుమార్

**నల్గొండ జులై 24( తెలంగాణ వాణి ప్రతినిధి )**
నల్గొండ జిల్లాలో ఆఫ్లియేషన్ లేని కాలేజీలపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ జిల్లా విద్యాధికారి సుసింధర్ రావుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో నల్గొండ అతిపెద్ద జిల్లా కావున నల్గొండ జిల్లాలో అప్లికేషన్ కాలే పర్మిషన్ లేకుండా కళాశాలలు నడుపుతూ ఒకే పర్మిషన్ తీసుకొని మూడు నాలుగు బిల్డింగ్స్ లో కాలేజీలు నడుపుతున్నారు ఫైర్ సేఫ్టీ లేని కళాశాలలపై మౌలిక వసతులు కళాశాలలపై చర్యలు తీసుకొని హాస్టల్ పర్మిషన్ లేకున్నా వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులను ముఖ్యముక్కి హాస్టల్లో ఉంచడం జరుగుతుంది కావున కళాశాలలో స్పార్క్ బ్యాచ్ పేరిట వేల రూపాయల బుక్స్ పేరు మీద డబ్బులు వసూలు చేయడం జరుగుతుంది కావున ఇలాంటి కళాశాలపై చర్యలు తీసుకొని వాటి గుర్తింపు రద్దు చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి బండారి శంకర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మాతంగి శ్రీకాంత్ రాష్ట్ర కోఆర్డినేటర్లు కామల్ల నరేష్ బాకీ తరుణ్ తదితరులు పాల్గొన్నారు

## పేపర్ లీక్‌కు నిరసనగా అంతర్గాంలో విద్యాసంస్థల బంద్

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎన్ఎస్‌యూఐ డిమాండ్**
**పెద్దపల్లి, జూలై 24(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ బంద్‌కు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు విశేషంగా స్పందించగా, విద్యార్థి సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ అంతర్గాం మండల అధ్యక్షుడు దారవేణి ప్రశాంత్ మాట్లాడుతూ, నీట్ పరీక్ష పేపర్ లీకేజీ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో విఫలమైన జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి, నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని కోరారు. అలాగే, ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు



లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనలతో ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వివేకా హత్య కేసు : నాంపల్లి కోర్టులో సునీతకు నిరాశ

తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నాంపల్లిలోని ప్రత్యేక సీబీఐ కోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివేకా హత్య కేసులో మరింత లోతుగా, సమగ్రంగా దర్యాప్తు జరిపించాలని కోరుతూ ఆయన కుమార్తె నర్రెడ్డి సునీత దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. వివేకా హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులను తేల్చేందుకు మరింత లోతైన దర్యాప్తు అవసరమని సునీత తమ పిటిషన్‌లో పేర్కొన్నారు. సీబీఐ అధికారులు దర్యాప్తును సమగ్రంగా నిర్వహించలేదని, ఈ కేసులో ఇంకా పలువురు కీలక అనుమానితులను ప్రశ్నించాల్సి ఉందంటూ ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కాబట్టి కేసులో తదుపరి విచారణ కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

## లక్షెట్టిపేటలో యూఎస్ఎఫ్ఐ నిరసన ర్యాలీ




**లక్షెట్టిపేట, జూలై 24 (తెలంగాణ వాణి):**
నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నిరసనగా మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి తిరుపతి మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసుల చర్యలను ఖండిస్తూ, వారిపై నమోదైన కేసులను ఎత్తివేసి, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## అంబుగంలో ఉచిత వైద్య శిబిరం



**నిర్మల్-కుంటాల, జూలై 24 (తెలంగాణ వాణి):**
నిర్మల్ జిల్లా కుంటాల మండలం అంబుగం గ్రామంలో జీడీఆర్ మెమోరియబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామస్థులకు రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ట్రస్ట్ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కళ్యాణ్, గ్రామ సర్పంచ్, ఆసుపత్రి ఇన్‌చార్జి రఘువీర్ పాటిల్, వైద్య సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ పాఠశాలలో భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి వేడుకలు





**నిర్మల్ - భైంసా: జూన్ 24 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో తొలి ఏకాదశి వేడుకలను ప్రీ ప్రైమరీ విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ విఠల--రుక్మిణి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భైంసా నుంచి మహారాష్ట్రలోని పండరీపుర్ వరకు ఉన్న పుణ్యక్షేత్ర మార్గాన్ని ప్రతిబింబించే రూట్ మ్యాప్‌ను విద్యార్థులు సృజనాత్మకంగా రూపొందించి ప్రదర్శించారు. ఈ ప్రదర్శన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకుంది. సంప్రదాయ దుస్తుల్లో అలంకరించిన చిన్నారులు “విఠల విఠల పాండురంగ విఠల” అంటూ భక్తి భజనలు ఆలపించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. పలువురు విద్యార్థులు తొలి ఏకాదశి విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను వివరించి అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



## ధర్మారెడ్డి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం

**నాగిరెడ్డిపేట మండలం జూలై 24 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డి పేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామంలో శుక్రవారం రోజున ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు . ప్రస్తుత కాలంలో సీజనల్ వ్యాధి విషయంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైద్యులు గ్రామానికి వచ్చి జ్వరాలకు ,బిపి ,షుగర్ ,రక్త పరీక్షలు చేశారు . మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు . ప్రజలకు వైద్యులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . మనం నివసించే ప్రాంతాలలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకునేలా చూసుకోవాలని సూచనలు చేశారు . ఎలాంటి గుంతలలో నీరు నిలవకుండా చూసుకోవాలని సూచించారు . ఇటి కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎం ఎల్ హెచ్ పి లావణ్య ,ఏఎన్ఎం యమునా, ఉపసర్పంచ్ జయరాజు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ గూటికి బిఆర్ఎస్ సర్పంచులు



**నాగిరెడ్డిపేట మండలం జూలై 24 :(తెలంగాణ వాణి ప్రతినిధి)**
నాగిరెడ్డిపేట మండలంలోని బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు నాయకులు శుక్రవారం రోజున నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్రావు కండువా కప్పి కాంగ్రెస్లోకి ఆహ్వానించారు . కాంగ్రెస్ పార్టీలో చేరిన బంజారా గ్రామపంచాయతీ సర్పంచ్ సురేష్ నాయక్ మెల్ల కుంట తండా గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ మెల్ల కుంట తండా గ్రామపంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మోహన్ నాయక్ తమ కార్యకర్తలతో మదన్మోహన్రావు ఆధ్వర్యంలో పార్టీలో అధికారికంగా చేరారు . పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ,ప్రజా సంక్షేమం కార్యక్రమాలను , రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు . నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్రావు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలతో మనలను పొందుతున్నారు కాబట్టి ఇలాంటి గొప్ప నాయకుల నాయకత్వంలో పనిచేయాలని కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు . రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావం పని చేస్తామని తెలిపారు . ఈ చేయి కథ నాగిరెడ్డిపేట మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు . ఈ చేరికలు ఇలాంటి బలోపేతం లేదని తెలిపారు .

## లాఠీచార్జీలతో కాదు.. న్యాయంతో పాలించాలి

### జాతీయ మాల మహానాడు

**మెదక్, జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నీట్ బాధిత విద్యార్థులు చేపట్టిన నిరసనలపై పోలీసుల లాఠీచార్జీ, అణచివేత చర్యలను జాతీయ మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు దళితరత్న ఎన్. సంజీవ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం రాయిలాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శాంతియుత నిరసనలు ప్రతి పౌరుడి రాజ్యాంగ హక్కు అని, వాటిని బలప్రయోగంతో అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. నీట్ బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని, నిరసనకారులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత కోసం విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త సోనం వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్చలు జరపాలని కోరారు. యువత ఆశయాలను గౌరవిస్తూ విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని, విద్యార్థుల న్యాయమైన ఉద్యమాలకు జాతీయ మాల మహానాడు పూర్తి మద్దతు ఉంటుందని సంజీవ స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దళిత--బహుజన సంఘాలతో కలిసి జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

## జమ్మికుంటలో 'సర్'పై కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం



**జమ్మికుంట, జులై 24, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట, శుక్రవారం: రాష్ట్రంలో సమగ్ర ఓటరు జాబితా సవరణ నమోదు ప్రక్రియ (ఎస్ఐఆర్) నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), కో-ఆర్డినేటర్లతో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జమ్మికుంట మండల, పట్టణ పరిధిలోని బీఎల్ఏలు, కో-ఆర్డినేటర్లు, పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ, బీఎల్ఏల వద్ద ఉన్న పూర్తి సమాచారం కో-ఆర్డినేటర్ల వద్ద కూడా ఉండాలని సూచించారు. గ్రామాల్లో ఓటరు నమోదు ఫారాలు అందుబాటులో లేకపోతే వెంటనే సంబంధిత బీఎల్ఓల ద్వారా కో-ఆర్డినేటర్లకు సమాచారం అందించాలని, అక్కడి నుంచి తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అత్యంత ప్రాధాన్యతతో పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించి పూర్తి సమాచారం కోరినట్లు తెలిపారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా ప్రతి కార్యకర్త బాధ్యతగా పని చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో జమ్మికుంట మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, గ్రామాల నాయకులు, బీఎల్ఏలు, కో-ఆర్డినేటర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తవక్లాపూర్ గ్రామంలో మినీ ఎస్‌బిఐ బ్యాంక్ ప్రారంభం

### నూతన మినీ బ్యాంకును ప్రారంభించిన మేనేజర్ విశాల్

**డిండి జూలై 24 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
డిండి మండలం తవక్లాపూర్ గ్రామంలో ముద్దమాళ్ళ సంధ్యారాణి కి పే పాయింట్ అద్వర్యంలో ఎస్ బి ఐ మినీ బ్యాంకు ని చెరుకుపల్లి ఎస్ బి ఐ మేనేజర్ విశాల్ పే పాయింట్ జిల్లా మేనేజర్ కనుకు నరేష్ ఎస్ బి ఐ చెరుకుపల్లి ఎఫ్ ఓ సురేష్ మరియు గ్రామ పెద్దలు వి ఓ ఎ లు బయ్యా వెంకటయ్య వంకేశ్వరం వెంకటయ్య మరియు ఎస్ హెచ్ జి లీడర్ లు గోరటి అంజమ్మ, నూకమ్ వెంకటరమణమ్మ, గ్రామ యువకులు గోరటి చంటి, సంపంగి బాలకృష్ణ, గుడిసెర్ల ముత్యాలు ఎనుక బాలకృష్ణ, నూకం నరేంద్ర స్వామి తదితరులు పాల్గోని చెరుకుపల్లి ఎస్ బి ఐ మేనేజర్ విశాల్ తదితరులు పాల్గొని నూతన బ్యాంకు ను ప్రారంభించారు.




ఈ సందర్భంగా ఎస్ బి ఐ చెరుకుపల్లి బ్యాంకు మేనేజర్ విశాల్ మాట్లాడుతూ బ్యాంకు సేవలని గ్రామ ప్రజలు మరియు చుట్టు ప్రక్కల గ్రామ అనుసంధాల తాండ ప్రజలు ఉపయోగించు కోవాలని, డిపాజిట్ మరియు విత్ డ్రా అలాగే సమభావన సంఘాల పొదుపు మరియు అప్పు డబ్బులు,మినీ ఎటిఎం పని వివరాలు, ప్రింటర్ ద్వారా రషీదుల వివరాలు, ప్రతి రోజు 40,000.00 రూపాయలు విత్ డ్రా లు 10 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరికి కొత్త ఖాతాలు ఓపెన్ చేయడం ఈ కే వై సి లు చేసుకోవచ్చు అని అదేవిధంగా వీటన్నిటిని చేసుకోవడం కొసం చెరుకుపల్లి ఎస్ బి ఐ బ్యాంకు వరకు రావాల్సిన పని లేదు అని మీ సమయం కూడా వృధా కాదు అని తెలిపారు. అదేవిధంగ్ల పే పాయింట్ జిల్లా మేనేజర్ కనుకు నరేష్ మాట్లాడితు, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, జీవన్ జ్యోతి భీమా యోజన, అటల్ పెన్షషన్, గురించి వివరించారు. తవక్లాపూర్ గ్రామంలో ముద్దమాళ్ళ సంధ్యారాణి కి పే పాయింట్ అద్వర్యంలో ఎస్ బి ఐ మినీ బ్యాంకు ని చెరుకుపల్లి ఎస్ బి ఐ మేనేజర్ విశాల్ పే పాయింట్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కనుకు నరేష్ గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు కలిసి ఈ నూతన బ్యాంకును ప్రారంభించారు.

# చదువుల తల్లికి అండగా ఎమ్మెల్యే జిఎంఆర్

- ఉన్నత విద్య కోసం రూ.1.50 లక్షల ఆర్థిక సహాయం
- బాసర ట్రిపుల్ ఐటీలో చేరనున్న విద్యార్థిని

**హర్షినికి ఉన్నత చదువులకు భరోసా**

**పటాన్ చెరు, జూలై 24, (తెలంగాణ వాణి):**
పేదరికం ప్రతిభకు అడ్డంకి కాకూడదన్న సంకల్పంతో పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. ఉన్నత విద్యను కొనసాగించే అవకాశాన్ని ఆర్థిక ఇబ్బందుల కారణంగా కోల్పోయే పరిస్థితిలో ఉన్న ఓ నిరుపేద విద్యార్థినికి రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించి ఆమె విద్యా భవిష్యత్తుకు అండగా నిలిచారు. తెల్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థిని హర్షిని, 574 మార్కులతో ప్రతిష్ఠాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. కుటుంబ ఆర్థిక పరిస్థితులతో ఫీజులు చెల్లించడం సాధ్యం కాక, ఉన్నత విద్యపై ఆశలు సన్నగిల్లాయి. ఈ విషయాన్ని స్థానికులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే.. విద్యార్థినిని, ఆమె కుటుంబ సభ్యులను పిలిపించి ధైర్యం చెప్పడంతో పాటు, బాసర ట్రిపుల్ ఐటీలో ఆరు సంవత్సరాల విద్యాభ్యాసానికి అవసరమైన



ఫీజుల నిమిత్తం రూ. 1.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రతిభ కలిగిన విద్యార్థులు కేవలం ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో హర్షిని ఉన్నత విద్యాభ్యాసానికి అండగా నిలిచామని తెలిపారు. భవిష్యత్తు లోను సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అందించిన సహాయానికి విద్యార్థిని హర్షిని, ఆమె కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఇంద్రేశమ్ మాజీ సర్పంచ్ బండి హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథపూర్ హై లెవల్ బ్రిడ్జి మంజూరుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వినతి

**జగిత్యాల జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి )**
హైదరాబాద్ /రాయికల్ మండలం బోర్నపల్లి నుంచి జగన్నాథపూర్ గ్రామం వరకు రహదారిపై హై లెవల్ బ్రిడ్జి మంజూరు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జగన్నాథపూర్ గ్రామం పెద్దవాగు నది, దట్టమైన అడవుల మధ్య ఉన్న పూర్తిగా గిరిజన గ్రామమని తెలిపారు. గ్రామ ప్రజలు తమ రోజువారీ అవసరాలు, విద్య, వైద్యం, ప్రభుత్వ సేవల కోసం మండల కేంద్రం రాయికల్‌కు చేరుకోవాలంటే ప్రస్తుతం దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని వివరించారు. గ్రామ ప్రజల రవాణా ఇబ్బందులను శాశ్వతంగా పరిష్కరించేందుకు బోర్నపల్లి నుంచి జగన్నాథపూర్ వరకు ఉన్న రహదారిపై సుమారు రూ. 16.20 కోట్ల అంచనా వ్యయంతో హై లెవల్ బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రతిపాదించినట్లు తెలిపారు. ఈ వంతెన నిర్మితమైతే బోర్నపల్లి మీదుగా రాయికల్ మండల కేంద్రానికి నేరుగా రాకపోకలు సాగించేందుకు అవకాశం



కలుగుతుందని, గిరిజన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

## జగిత్యాలలో సేవా కార్యక్రమాలతో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

**జగిత్యాల, జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని జగిత్యాలలో బీఆర్ఎస్ నాయకులు సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కేటీఆర్ పిలుపు మేరకు ఆర్భాటాలకు దూరంగా వాల్మీకి ఆవాసం సేవా





భారతి లోని విద్యార్థులకు ఒక రోజు భోజన ఖర్చులను భరించి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ తనయుడు ఎల్. కార్తికేయ ఆధ్వర్యంలో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా శ్రీ శివగాయత్రీ అనాథ వృద్ధాశ్రమానికి సుమారు రూ. 10 వేల విలువైన బియ్యం, కందిపప్పు, వంటనూనె తదితర నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేటీఆర్‌కు దీర్ఘాయుష్షు కలగాలని, కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాల్లో పట్టణ బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, వృద్ధాశ్రమం మరియు వాల్మీకి ఆవాసం నిర్వాహకులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**జమ్మికుంట, జులై 24, (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో( బి ఆర్ ఎస్ ) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను (బి ఆర్ ఎస్ ) నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలతో నిండి ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను ఆనందంగా



జరుపుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతానికి కేటీఆర్ అందిస్తున్న నాయకత్వం కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, (బి ఆర్ ఎస్ ) పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## ఎల్ఎండి డైట్ లో అనుమతులు లేని బ్లాస్టింగ్స్..

### భయాందోళనలో స్థానికులు

**తిమ్మాపూర్,జులై 24, ( తెలంగాణ వాణి ప్రతినిధి)**
తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి డైట్ కళాశాల ప్రాంగణంలో చేపడుతున్న నూతన నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. స్థలంలో అడ్డుగా ఉన్న బండరాయిని తొలగించేందుకు ఎలాంటి అధికారిక అనుమతులు తీసుకోకుండానే భారీ బ్లాస్టింగ్స్‌కు పాల్పడుతున్నారు. నివాస గృహాలకు అతి సమీపంలో ఈ పేలుళ్లు నిర్వహిస్తుండటంతో తీవ్రతకు ఇళ్లు దద్దరిల్లుతున్నాయి. బ్లాస్టింగ్ సమయంలో రాళ్ల తునకలు ఇళ్లపై పడుతుండటంతో స్థానికులు తీవ్ర ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, బ్లాస్టింగ్స్ నిలిపివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## శిశు మందిర్ పాఠశాలలో గోరింటాకు పండుగ.



**హుస్నాబాద్, జూలై 24(తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో గోరింటాకు పండుగను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థినులు, విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య గోరింటాకు పెట్టించుకొని పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానా చార్యురాలు పి. శ్రీలత మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడు కోవాలని, ఎప్పటికీ మరువకూడదని సూచించారు. ఆషాఢ మాసం వర్షాకాలం ప్రారంభమయ్యే సమయం కావడంతో ఈ కాలంలో నీటి ద్వారా చర్మవ్యాధులు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వచ్చే అవకాశముంటుందని తెలిపారు. గోరింటాకులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు క్రిములను నాశనం చేసి చర్మ ఆరోగ్యాన్ని కాపాడటంలో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు పోషకులు డి. శ్రీనివాస్ దంపతులు పాల్గొని విద్యార్థులనుఅభినందించారు. అలాగే మాతాజీలు చిన్నారులందరి చేతులకు అందంగా గోరింటాకు పెట్టి పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయం, ఆరోగ్య అవగాహన,ఆనందోత్సాహాలసమ్మేళనంగానిర్వహించిన ఈకార్యక్రమంవిద్యార్థుల ను విశేషంగా ఆకట్టుకుంది.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు

### బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్



**డిండి జులై 24( తెలంగాణ వాణి ప్రతినిధి )**
డిండి మండలం చెరుకుపల్లి గేటు వద్ద బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్ రావు, మాజీ జడ్పీటీసీ రాఘవ చారి, గిరమోని శ్రీను, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ రావు, మాజీ సర్పంచ్ కాట్రావత్ వెంకటేష్, కామేపల్లి భాస్కర్, కటిక బండ తండా సర్పంచ్ బాధ్య నాయక్, ఉప సర్పంచ్ విజయ్, అరుణ్, బాలాజీ నాయక్, పీర్ మహమ్మద్, భాసిత్, గొడుగు వెంకటయ్య మాజీ సర్పంచ్ పుల్ సింగ్, కొర్ర గోపాల్ , రమేష్, సురేష్, శంకర్ , సాయి కుమార్, నిజాం నగర్ మాజీ సర్పంచ్ నరేష్ తదితరులు పాల్గొనారు.

# ఘనంగా జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## విద్యార్థులకు బుక్స్, పెన్స్ పంపిణీ.

**హుస్నాబాద్ జులై 24 (తెలంగాణ వాణి ఆర్ సి)**
హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వృక్షప్రసాద దాత, బడుగు బలహీనవర్గాలఆశాజ్యోతి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి, కేబీ కాలనీలో ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు బుక్స్, పెన్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజక వర్గంలోగత4సంవత్సరాలు గా ఆపదలో ఉన్న ప్రతి పేదవారికి తనవంతు సహాయంచేస్తూఆదుకుంటున్న గొప్ప మానవతా వాది జేఎస్ఆర్ అని కోనియాడారు. ప్రతి వేసవికాలంలోబాటసారులకు, ప్రజలకు కూల్ ఫ్రీజ్ ఏర్పాటు చేసి, దాదాపు 50 లక్షలు స్వంత ఖర్చులతో చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహం తీరుస్తున్నారని తెలిపారు. నిరుపేద కుటుంబంలో మరణించిన వ్యక్తి కుంటుంబానికి బాసటగా బియ్యం పంపిణీ చేస్తున్నారని చెప్పారు. అనేక మంది కుటుంబాల కు ఆసరాగా తనవంతు సహాయం చేస్తూ పేద ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారని కొనియాడారు. ఆ భగవంతుడు జేఎస్ఆర్ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ జన్మదిన వేడుకలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ఉపాధ్యక్షురాలు కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లె లక్ష్మయ్య బొప్పిశెట్టి సాయిరామ్,అకోజు అరుణ్ కుమార్, శక్తి కేంద్ర ఇంచార్జ్ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు పూదరి కిష్టయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, లకావత్ శారద, ఆశాడపు శ్రీనివాస్, నల్లా మహేందర్ రెడ్డి, నాయకులు బోనగిరి రాజేష్, గౌరవేని తిరుపతి, వొద్దిరాల అశోక్, న్యాలం సందీప్, రామకృష్ణ, వేణుగోపాల్, నేరెల్ల రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా పాఠశాల బంద్



**కోరుట్ల రూరల్, జూలై 24 (తెలంగాణ వాణి ఆర్సీ ):**
నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి నిరసనగా కోరుట్ల మండలం కల్లూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్నేని రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ పుల్లూరి వెంకటేష్, వార్డు సభ్యులు శ్రీధర్, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు తర్రా రమేష్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పంపిణీ



**పటాన్ చెరు, జూలై 24, (తెలంగాణ వాణి):**
ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతీ నగర్ డివిజన్ బాంబే కాలనీకి చెందిన వలిగొండ ముత్యాలు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన ఒక లక్ష 50 వేల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు



**చందంపేట జులై 24( తెలంగాణ వాణి ప్రతినిధి )**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను చందంపేట హెడ్ కోటర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందల పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జార్పుల లోక్య నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ రాష్ట్ర అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, పారిశ్రామిక రంగ ప్రోత్సాహం, ఐటీ రంగ విస్తరణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు లోక్య నాయక్ శంకర్ శ్రీను శివ తరి గోవర్ధన్ అందుగుల సైదులు జబ్బు శ్రీశైలం బాలవర్ధిరాజ్ కొండల్ రెడ్డి యాదయ్య శ్రీశైలం సర్పంచులు హరిలాల్ యువజన నాయకులు, రవి ప్రభాకర్ వకార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



**పటాన్‌చెరు, జూలై 24 (తెలంగాణ వాణి):**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గీత భూపాల్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరాల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన మొత్తం 19 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,000 చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.
అదే కళాశాలకు చెందిన ఓ విద్యార్థిని ఢిల్లీ యూనివర్సిటీలో బి.ఏ. ఆనర్స్‌లో సీటు సాధించినప్పటికీ హాస్టల్ ఫీజు చెల్లించలేని పరిస్థితిని తెలుసుకున్న ఆదర్శ్ రెడ్డి, ఆమె ఉన్నత విద్యకు ప్రోత్సాహంగా రూ. 60 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## భూ భారతి రీ-సర్వేతో భూముల హక్కులకు శాశ్వత భద్రత: కలెక్టర్ బి. సత్యప్రసాద్



**కోరుట్ల రూరల్, జూలై 24 (తెలంగాణ వాణి):**
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన భూ భారతి రీ-సర్వే కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలం సంగెం గ్రామంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రీ-సర్వే ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూములను శాస్త్రీయంగా కొలిచి డిజిటల్ మ్యాపులు రూపొందిస్తామని తెలిపారు. గ్రామ సరిహద్దులు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ భూముల సర్వే అనంతరం పట్టా భూముల రీ-సర్వే చేపడతామని, రైతులకు ముందస్తుగా నోటీసులు జారీ చేసి వారి సమక్షంలోనే సర్వే నిర్వహిస్తామని చెప్పారు. భూముల హద్దులను స్పష్టంగా చూపిస్తూ రైతులు సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని, దీంతో భవిష్యత్తులో భూ వివాదాలు నివారించి భూయజమానుల హక్కులకు శాశ్వత రక్షణ కల్పించవచ్చని పేర్కొన్నారు. సంగెం గ్రామంలో పంచాయతీ భవనం, వీవో భవనం, డ్రైనేజీ నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని వెల్లడించారు. నిర్మాణంలో ఉన్న వీవో భవనాన్ని పరిశీలించి త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపీడీవో, రెవెన్యూ అధికారులు, సర్వేయర్ కుమారస్వామి, సర్పంచ్ చీటీ స్వరూపారాణి, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ధర్నా చౌక్‌కి కదిలిన పటాన్ చెరు యువత

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో 300కు పైగా వాహనాలతో భారీ ర్యాలీ.
- విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటం
- ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరమా
- విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, జూలై 24, (తెలంగాణ వాణి):**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ.. ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగిస్తోందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి లోకానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దమనకాండ కు వ్యతిరేకంగా శుక్రవారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలు, 300 పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.





పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. నీట్ వంటి కీలకమైన జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం మూలంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత కరువైందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో న్యాయం చేయాలంటూ లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా శాంతియుత నిరసన ప్రదర్శనలు చేపడుతుంటే.. అత్యంత పాషవికంగా లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు మాదిరి పృథ్వి రాజ్, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## యశ్వంతరావు పేటలో భూభారతి భూ సర్వే (రీ సర్వే) అవగాహన సదస్సు

**జగిత్యాల /బుగ్గారం :24 జులై (తెలంగాణ వాణి విలేకరి )**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావు పేట గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం అనుగుణంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సర్వె మరియు ల్యాండ్ రికార్డ్స్ శాఖ నిర్వహిస్తున్న భూభారతి భూ రీసర్వే పై అవగాహన గ్రామసభ బుగ్గారం మండల రెవెన్యూ అధికారి ఎమ్మార్వో ఆధ్వర్యంలో యశ్వంతరావు పేట గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూభారతి ప్రక్రియ భూ రికార్డుల నిర్వహణ సర్వే విధానం రైతులు కూడ పాటించాల్సినటువంటి విధానం అంశాలపై అధికారులు వివరిస్తూ, రైతులకు ఎలాంటి భూమి సర్వే లు హెచ్చుతగ్గులు ఉండి ఒకరి సర్వే నంబర్ పై మరొకరి సర్వేలు మారిన వారికి మోకా కస్తూ స్థలాన్ని పరిశీలించి రైతులకు సరైన క్రమంలో భూమి సర్వే సరి చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, వైద్య అధికారులు ఎంపీడీవో అధికారులు గ్రామ కార్యదర్శి,అధికారి,గ్రామ సర్పంచ్ వురిమెట్ల లక్ష్మి -బుచ్చయ్య, ఉపసర్పంచ్ కోల శ్రీనివాస్, వార్డ్ మెంబర్స్ గ్రామ ప్రజలు రైతులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



## పడగరాయి గుట్ట ఆలయంలో అభివృద్ధి పనులకు దాతల సహకారం

**హుజూర్‌నగర్, జూలై 24 (తెలంగాణ వాణి):**
హుజూర్‌నగర్ సమీపంలోని పడగరాయి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో దాతల సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి సీసీ కెమెరాల ఏర్పాటుకు వేపల సింగారం గ్రామానికి చెందిన ముడెం జోజి రెడ్డి--పద్మ దంపతులు రూ. 10 వేల విరాళం అందించారు. ఖమ్మానికి చెందిన గోకుల వేదమూర్తి--కస్తూరి దంపతులు రూ. 11 వేల విరాళం అందించగా, గోపి పిట్టంగు రోటర్‌ను ఉచితంగా అందజేస్తామని ప్రకటించారు. ఇన్వర్టర్ ఏర్పాటుకు హుజూర్‌నగర్‌కు చెందిన సాయిబాబా ఎంటర్‌ప్రైజెస్ నిర్వాహకులు వల్లాల వీరభద్రం--రాధా దంపతులు రూ. 20 వేల విరాళం అందించారు. ఈ సందర్భంగా దాతలందరికీ ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు







## ఆలకుంట రాజేశం చొరవతో వడ్డెర కాలనీలో విద్యుత్ స్తంభాల సమస్యకు పరిష్కారం

**పెద్దపల్లి, జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అంతర్గాం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో ప్రమాదకరంగా మారిన శిథిల విద్యుత్ స్తంభాల సమస్య పరిష్కారానికి ఆలకుంట రాజేశం చేసిన చొరవ ఫలించింది. రాజేశం, దొబ్బల తరుణ్‌తో కలిసి ఎమ్మెల్యే ఎం.ఎస్. మకాన్ సింగ్ రాజ్ ఠాగూర్‌ను కలిసి సమస్యను వివరించగా, ఆయన వెంటనే విద్యుత్ శాఖ ఏఈకి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే సూచనల మేరకు శుక్రవారం ఏఈ కాలనీని సందర్శించి విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ప్రమాద´కరంగా ఉన్న పాత స్తంభాల స్థానంలో త్వరలోనే కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తామని అధికారుల హామీతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ఎమ్మెల్యే, ఆలకుంట రాజేశం, దొబ్బల తరుణ్ మరియు విద్యుత్ శాఖ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతి చెందిన రైతు కుటుంబానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ అండ



**కొమురవెల్లి, జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం తపాస్‌పల్లి గ్రామానికి చెందిన రైతు కంకణాల కనకయ్య ఆకస్మికంగా మృతి చెందడంతో, బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, కనకయ్యకు ఉన్న ముగ్గురు కుమార్తెల విద్యాభ్యాసానికి తన వంతు సహకారం అందిస్తూ, వారి భవిష్యత్తుకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుట్ట కనకరాజు, ఉపసర్పంచ్ ములుగు నర్సింహులు, రైతు కోఆర్డినేటర్ కంకణాల నరేష్, ఈగ యాదయ్య, నాగమల్ల శ్రీనివాస్, కంకణాల సిద్ధులు, చిన్నోళ్ల కనకయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జానపద అకాడమీ ఏర్పాటు చేయాలి: తెలంగాణ జానపద కళాకారుల సంఘం



**హుస్నాబాద్, జూలై 24 (తెలంగాణ వాణి ఆర్సి):**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో తెలంగాణ జానపద సకల వృత్తి కళాకారుల సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలస సుభాష్ చంద్రబోస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళాకారుల పోరాట ఫలితంగానే గుర్తింపు కార్డులు మంజూరయ్యాయని, వృద్ధ కళాకారులకు పెన్షన్లు కూడా వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ సంస్కృతి పరిరక్షణ కోసం రాష్ట్రంలో జానపద అకాడమీ ఏర్పాటు చేసి ప్రత్యేక సాంస్కృతిక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.
గోల్కొండ బోనాల వంటి ఉత్సవాల్లో గ్రామీణ జానపద కళాకారులకు ప్రాధాన్యం కల్పించాలని, కళాకారులందరూ గుర్తింపు కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జానపద అకాడమీ ఏర్పాటుపై త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి వేముల వీరస్వామి, మండల అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, దండబోయిన కొమురెల్లి సంపత్, రాములు, ఐలయ్య, సీనియర్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్‌లో ఘనంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జులై 24,(తెలంగాణ వాణి ప్రతినిధి) :**
సింగపూర్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను సింగపూర్‌లో ఘనంగా నిర్వహించారు. విదేశీ పర్యటనలో ఉన్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభిమానులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ ప్రజలకు మరింత సేవ చేసేలా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన కార్యదర్శికి ఘన సన్మానం



**హుజూర్‌నగర్, జూలై 24 (తెలంగాణ వాణి):**
జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన కార్యదర్శిని డీసీఎల్ సృజన పార్ట్‌టైమ్ స్వీపర్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్ట్‌టైమ్ స్వీపర్ల సమస్యలను కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎల్ సృజన యూనియన్ అధ్యక్షుడు పిట్ట హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కస్తాల మధు, కోశాధికారి ఖమ్మంపాటి మధుసూదన్, నాగమ్మ, గని శివ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం కోసం అడుగు.. ZPHS తెల్లాపూర్‌లో మొక్కలు నాటిన కొల్లూరు ఎస్ఐ మురళి



**తెల్లాపూర్, జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పర్యావరణ పరిరక్షణే భావితరాల భద్రతకు పునాది అని కొల్లూరు ఎస్ఐ మురళి అన్నారు. శుక్రవారం తెల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) ఆవరణలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ మురళి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని సూచించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు పచ్చదనం పెంపు అత్యవసరమని, విద్యార్థులు ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. ఇలాంటి కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడంతో పాటు భావితరాల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంపొందిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## బిఆర్ఎస్ లోకి కొనసాగుతున్న వలసలు

- చిన్నగుంటపల్లి కాంగ్రెస్ కార్యకర్తలు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిక
- కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన మాజీ మంత్రి



**వనపర్తి : జూలై 24, (తెలంగాణ వాణి )**
వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాత,కొత్త వాళ్ల కలియికతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పార్టీలో చేరిన వారిలో కందూరు. శాంతయ్య,దండు.లక్ష్మయ్య,కందూరి.ఎల్లయ్య,చిన్న వెంకటస్వామి, దండు.రాజు, పానుగంటి.రాజు,గొర్ల. సతీష్,పానుగంటి. గోపాల్,గొర్ల. రమేష్,పానుగంటి.మహేష్,గొర్ల.రాజు,చరణ్,ఆర్కటం.ఆంజనేయులు, గున్న.చంద్రారెడ్డి, పోతురాజు.బాలయ్య,మధు,పానుగంటి.రవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, చిట్యాల. రాము, పానుగంటి.రాము, ధర్మ శాస్త్రి,భగవంతు యాదవ్, మైకెల్, పుల్లయ్య, బాలయ్య,పి.రాము,రాజేశ్వర్ రెడ్డి, శంషుద్దీన్,విష్ణు,కొమ్ము.రాము,స్వామి,జి.రాజు ఉన్నారు

# పురవీధులలో లోపించిన పరిశుభ్రత

- రహదారులు, ఖాళీ స్థలాలలో వర్షపు నీరు, చెత్తాచెదారం
- వర్షం నీరుతో దుర్వాసన, ఈగలు,దోమల బెరద
- ఫాగింగ్ ను విస్మరించిన మున్సిపాలిటీలు
- మున్సిపల్ కమిషనర్, చైర్మన్ పుర వీధుల్లో పర్యటించాలి





**వనపర్తి : జూలై 24, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లాలో వనపర్తి, కొత్తకోట,పెబ్బేరు, ఆత్మకూర్, అమరచింత ఐదు మున్సిపాలిటీలలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో లోపించిన పరిశుభ్రత. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో ఇది ఒకటి. జనాభా పెరుగుదల, మున్సిపల్ యంత్రాంగం నిర్లక్ష్యం, ప్రజల్లో అవగాహన లోపం వల్ల పట్టణాలు మురికి కుంపలుగా మారుతున్నాయి.
మున్సిపాలిటీ పరిసరాల శుభ్రతను పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం వర్షాకాలంలో దోమలను అరికట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం. లేదని ప్రజల నుండి విమర్శలున్నాయి. పురపాలికలైన వనపర్తి, పెబ్బేరు, కొత్తకోట, ఆత్మకూరు, అమరచింతలో ఫాగింగ్ ను విస్మరించారు. దోమల బెడదతో కంటిమీద కునుకు ఉండటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వనపర్తి పురపాలికలో శ్రీనివాసపూర్, బోనమ్మతండా, మర్రికుంట, మర్రికుంట తండా, నాగవరం, నాగవరం తండా, రాజనగరం, నర్సింగాయపల్లి విలీనం మయ్యాయి. అదేవిధంగా హరిజనవాడ, జంగిడిపురం, మర్రికుంట, గాంధీనగర్, చందాపూర్ రోడ్డు పట్టణంలోని రహదారుల్లో, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు, బురద పేరుకు పోవడంతో దుర్వాసన వెదజల్లడమే కాకుండా దోమల బెడద ఎక్కువైంది. వాటి నివారణకు 15 రోజులకోసారి ఫాగింగ్ చేయాల్సిన ఉన్నా మున్సిపల్ అధికారులు చేయడం లేదు. ఇండ్ల నుండి, వీధుల నుండి రోజువారీ చెత్తను సేకరించడంలో మున్సిపల్ వాహనాలు క్రమం తప్పడం,నిర్వహణ లోపం, రోడ్లపైకి చెత్త పేరుకు పోవడం, నిరుపయోగమైన డ్రైనేజీలు, డ్రైనేజీలలో పూడిక తీయకపోవడం వల్ల మురుగునీరు రోడ్లపైకి ప్రవహించడం, ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై పడేయడం వల్ల, మురుగునీరు, చెత్త వల్ల దోమలు, ఈగలు పెరిగి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంది . వీధుల్లో చెత్త కుప్పలుగా పేరుకుపోవడం వల్ల స్థానికులు తీవ్ర దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ ఉదయాన్నే తడి చెత్త, పొడి చెత్తను వేరుగా సేకరించి



వర్షాకాలానికి ముందే డ్రైనేజీలలో పూడికతీత పనులు పూర్తి చేసి, రోడ్లపై చెత్త వేసే వారికి, ప్లాస్టిక్ వాడే వారికి జరిమానాలు విధించి పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తించి సహకరించే విధంగా మున్సిపల్ కమిషనర్లు, చైర్మన్లు పుర వీధుల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజల మధ్య ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.. SIRపై అవగాహన, అన్నదాన కార్యక్రమం

**తెల్లాపూర్ జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కే.టి. రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేసీఆర్ నగర్ ఫేజ్-2లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెయిన్ గేట్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల ప్రత్యేక సవరణ (వా×=) ప్రక్రియపై స్థానిక లిబూత్ లెవల్ ఆఫీసర్ల (దీూాలు)లిను కలిసి వివరాలు తెలుసుకున్నారు.వాIR ప్రక్రియను పూర్తి చేయని వారు ఓటు హక్కును కోల్పోయే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఆగస్టు 3లోగా ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ వివరాలను నమోదు చేసి ప్రక్రియను పూర్తి చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.
అనంతరం 65వ బ్లాక్‌లో రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లేపల్లి సోమిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మాజీ కౌన్సిలర్ గుడ్ల సాగర్, మాజీ టెలిఫోన్ బోర్డ్ సభ్యుడు దయాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు ఇంద్రారెడ్డి పాల్గొని



కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బిరాధర్ ఆంజనేయులు, షకీల్, మల్లేష్ యాదవ్, ఇమ్రాన్, కోటేష్ నాయక్, మహేష్, మణి, పాండు, సుధాకర్, రాంచరణ్ సింగ్, గోపి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజా సేవతో పాటు ఓటరు చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ఆకట్టుకుంది.

## రామ నర్సమ్మ మృతికి ప్రభుత్వ విప్ వేముల వీరేశం నివాళి



**నకిరేకల్, జూలై 24 (తెలంగాణ వాణి):**
నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పద్మానగర్ కాలనీకి చెందిన చిట్టిప్రోలు యాదగిరి తల్లి రామ నర్సమ్మ మృతికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం నివాళులర్పించారు. రామ నర్సమ్మ మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, వారికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ తాజా, మాజీ చైర్మన్ రజిత--శ్రీనివాస్, బోనగిరి యాదగిరి, కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణలంక ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి పర్వతం రాజేశ్వరి

**మధిర, జూలై 24 (తెలంగాణ వాణి):**
ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఎస్ఐని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి పర్వతం రాజేశ్వరి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పర్వతం రాజేశ్వరి మాట్లాడుతూ, విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండటం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, బాల్య వివాహాల నిషేధం, బాల కార్మిక వ్యవస్థ, విద్యా హక్కు చట్టం,



వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉంటే నేరాలను నివారించడంతో పాటు తమ హక్కులను కాపాడుకోవచ్చని వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని చట్టాలకు సంబంధించిన పలు అంశాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో విద్యా సంస్థల బంద్ విజయవంతం



**వనపర్తి: జూలై 24,(తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేశంలో విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ, వరుస పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు నేడు వనపర్తి జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా, విజయ వంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్యుఐ నాయకులు బీ. శ్రీకాంత్, అనిల్, శివ, అబ్రార్ , చరణ్, ఎం డి నబీల్, భాను, నరేష్,శ్రీకాంత్ , కార్తీక్ , కిరణ్ , రాజేష్ , బి.జి .వీ.ఎస్ శివ నాయక్, ఎస్ఎఫ్ఈ జిల్లా కన్వీనర్ బి. మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ డి. వీరన్ననాయక్,జిల్లా ఎస్ఎఫ్ఈ నాయకులు కుమార్, భరత్, హరీష్, సంతోష్, వెంకటేష్, ఉదయ్, మహేందర్ పిడిఎస్యూ జిల్లా కార్యదర్శి గణేష్ పీడీఎస్యూ జిల్లా అధ్యక్షులు దినేష్.ఏ ఈ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి వంశీ. తడుతరులు పాల్గొన్నారు.

## సర్ కార్యనిర్వహణకు ఐదు మండలాలకు ఇన్‌చార్జీల నియామకం

**నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**అశ్వారావుపేట, జూలై 24 (తెలంగాణ వాణి ఆర్సీ )**
అశ్వారావుపేట నియోజకవర్గంలో సార్ (వా×=) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఐదు మండలాలకు ఇన్‌చార్జీలను నియమించినట్లు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. శుక్రవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధ్యక్షతన అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు, జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సార్ కార్యక్రమం అమలుకు కార్యాచరణ రూపొందించి, మండలాల వారీగా జిల్లా నాయకులను ఇన్‌చార్జీలుగా నియమించారు. నియామకాల్లో భాగంగా అశ్వారావుపేట మండలానికి జిల్లా ఉపాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, దమ్మపేట మండలానికి తాండ్ర ప్రభాకర్, ములకలపల్లి మండలానికి మద్దిశెట్టి సత్యప్రసాద్, అన్నపురెడ్డిపల్లి మండలానికి కోల లక్ష్మీనారాయణ, చంద్రుగొండ మండలానికి తుమ్మ రాంబాబును ఇన్‌చార్జీలుగా నియమించారు. అనంతరం దమ్మపేట మండలం మొద్దులగూడెం గ్రామంలో 106వ బూత్‌లో 100 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేసిన బీఎల్ఏ స్వర్ణాల శ్రీనివాసరావును ఎమ్మెల్యే శాలువాతో



ఘనంగా సత్కరించారు. అలాగే చంద్రుగొండ మండల కోఆర్డినేటర్, బీఎల్ఏ లమేడ రాజుల దిలీప్‌ను కూడా శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో అశ్వారావుపేట నియోజకవర్గంలోని ఐదు మండలాల అధ్యక్షులు, జిల్లా స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలతో బాధ్యతగా వ్యవహరించాలి

సుల్తానాబాద్ : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని పెద్దపల్లి డీసీపీ బి.రామ్‌రెడ్డి శుక్రవారం వార్షిక తనిఖీల్లో భాగంగా పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న డీసీపీకి పోలీసు గౌరవ వందనం అందించారు. అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. గ్రేవ్ కేసులు, ముఖ్యంగా పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను తరచుగా తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సీఐకి ఆదేశించారు. రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెల వారి తాజా వివరాలను నమోదు చేయాలని సూచించారు.

# బేతలపాడులో వింత రంగుల పాము కలకలం

### అటవీ శాఖ అధికారులు పరిశీలించాలని గ్రామస్థుల విజ్ఞప్తి

**జూలూరుపాడు, జూలై 24 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బేతలపాడు గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం వింత రంగులతో కనిపించిన ఓ పాము స్థానికుల్లో ఆందోళనకు గురి చేసింది. గ్రామానికి చెందిన రైతు ఆంగోత్ సుంకళ్య పొలం పనులకు వెళ్తుండగా, మార్గమధ్యంలోని సోమలింగేశ్వర ఆలయం సమీప అటవీ ప్రాంతంలో విభిన్న రంగులు, ఆకారంతో ఉన్న పామును గమనించాడు. తన సమీపంలో ఎవరూ లేకపోవడంతో భయాందోళనకు గురైన ఆయన, సెల్‌ఫోన్‌లో ఆ పామును ఫొటో తీశాడు. ఆ పాము విషసర్పమా లేదా సాధారణ జాతికి చెందినదా అనే విషయం తెలియక వెంటనే గ్రామానికి చేరుకుని



కుటుంబ సభ్యులు, గ్రామస్థులకు సమాచారం అందించాడు. దీంతో ఆ ప్రాంతంలో కొంతసేపు కలకలం నెలకొంది. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులు స్పందించి, పాము ఏ జాతికి చెందినదో గుర్తించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే అటవీ ప్రాంతాలకు వెళ్లే రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com